StudySite.org StudySite.org

# గ్రూప్-1 ప్రిలిమినరీ ఎగ్జామ్

## Held on: 20-04-2008

1. 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫి' ఏర్పాటైయున్నది?
   1) కేరళలో 2) గోవాలో
   3) గుజరాత్‌లో 4) తమిళనాడులో
2. ఉత్తరాయణము సూచించునది?
   1) డిశంబర్ 23 నుండి జూన్ 21 మధ్యకాలమును
   2) జూన్ 21 నుండి డిశంబర్ 22 మధ్యకాలమును
   3) మార్చి 21 నుండి సెప్టెంబర్ 22 మధ్యకాలమును
   4) సెప్టెంబర్ 22 నుండి డిశంబర్ 22 మధ్యకాలమును
3. ఆంధ్ర ప్రదేశ్‌లో మొట్టమొదటి కృత్రిమ వర్షపాతమును కురిపించు ప్రయోగమును నిర్వహించినది?
   1) ఆత్మకూరు, అనంతపురం జిల్లా
   2) గాదంకి, చిత్తూరు జిల్లా
   3) మన్నెగూడ, రంగారెడ్డి జిల్లా
   4) చేవెళ్ళ, రంగారెడ్డి జిల్లా
4. తమిళనాడు నందలి నాగర్‌కోయిల్ నుండి శ్రీలంకను చేరుకొనుటకు ఎవరైనను, ఈ క్రింది వానిలో దేనిని దాటి పోవలెను?
   1) సుందా జలసంధి 2) పాక్ జలసంధి
   3) మన్నార్ సింధూ శాఖ 4) కచ్ సింధూ శాఖ
5. క్రింది వానిలో సరికాని ప్రకటనను కనుగొనుము?
   1) దక్షిణ అర్ధగోళములో అన్ని నెలల కంటే జనవరి నెల అత్యధిక వేడిగా నుండును
   2) యెల్లో సముద్రము ప్రపంచంలో తీరములేని సముద్రము
   3) స్ట్రాటో ఆవరణమును తరచు ఓజోన్ ఆవరణముగా పిలుచుదురు
   4) భూమధ్య రేఖను తరచు 'బృహత్ వృత్తము'గ పిలుచుదురు
6. ఈ క్రింది వానిలో సరియైన ప్రకటనను కనుగొనుము?
   1) కోసి ప్రాజెక్ట్, భారత మరియు బంగ్లాదేశ్‌ల ఉమ్మడి ప్రాజెక్ట్
   2) ఆంధ్ర ప్రదేశ్ తీరము కోంకన్ తీర ప్రాంతమునందలి భాగము
   3) అతిపెద్దదైన చమురు శుద్ధి కర్మాగారము హల్దియాలో ఉన్నది
   4) నైల్ నది ఒక విలక్షణమైన నది
7. డీజిల్ రైలు ఇంజనులను తయారు చేయు ప్రదేశము?
   1) పెరంబూర్ 2) జంషెడ్‌పూర్
   3) వారణాసి 4) చిత్తరంజన్
8. లోపలిగుండా వచ్చు సూర్య కిరణ ప్రసారమును ఏమందురు?
   1) పరావర్తనము (రిఫ్లెక్షన్)
   2) సూర్యపుటము / ఎండబెట్టడము (ఇన్సొలేషన్)
   3) వికిరణము (రేడియేషన్)
   4) వక్రీభవనము (రిఫ్రాక్షన్)
9. భూమి సూర్యునికి దగ్గరగ చేరు రోజు
   1) రవి నీచ 2) అపహేళి
   3) ఉత్తరాయణాంతము 4) దక్షిణాయనాంతము
10. భూకంపము యొక్క తీవ్రత ఎక్కువగా ఉండునది?
    1) నాభి బిందువు 2) ఆధి కేంద్రము
    3) భూమధ్య రేఖ 4) ధృవములు
11. ఈ క్రింది వానిలో వ్యవసాయ ఆధారిత కాని పరిశ్రమ ఏది?
    1) సిగరెట్టు 2) వనస్పతి
    3) పేపరు 4) సిమెంట్
12. రాజ్యాంగములోని ఏ ప్రకరణ జమ్మూ మరియు కాశ్మీర్‌నకు ప్రత్యేక హోదాను కల్పించుచున్నది?
    1) ప్రకరణ 365 2) ప్రకరణ 370
    3) ప్రకరణ 380 4) ప్రకరణ 390
13. దేశ జనాభాలో 2001 సంవత్సరమున షెడ్యూల్డు తరగతుల భాగము ఎంత?
    1) 17.5 శాతము 2) 21.4 శాతము
    3) 12.7 శాతము 4) 8.6 శాతము
14. ఈ క్రింది వానిలో ఏ పార్లమెంటరీ స్థాయీ సంఘముల క్రిందికి అంచనాల సంఘము వచ్చును?
    1) పరిశీలన సంఘములు
    2) ఆర్థిక వ్యవహారాల సంఘములు
    3) సభా వ్యవహారాల సంఘములు
    4) విచారణ సంఘములు
15. ఈ క్రింది రాష్ట్రాలలో అత్యధిక సంఖ్యలో గల రాజ్యసభ సభ్యులను కలిగిన రాష్ట్రము.
    1) రాజస్థాన్ 2) మధ్య ప్రదేశ్
    3) పశ్చిమ బెంగాల్ 4) ఆంధ్ర ప్రదేశ్
16. ఈ క్రింది వాటిలో దేవుని సమకూర్చుట కొరకు జవహర్ లాల్ నెహ్రూ నేషనల్ అర్బన్ రెన్యువల్ మిషన్ డిశంబర్ 2005 ఏర్పాటు అయినది?
    1) అన్ని మహా నగరములలో అవస్థాపన మరియు మౌలిక సేవలను సమకూర్చుట
    2) అన్ని చిన్న నగరములలో అవస్థాపన మరియు మౌలిక సేవలను సమకూర్చుట
    3) నగర అవస్థాపన మరియు నగర మౌలిక సేవలను, మిలియన్, అంతకన్నా ఎక్కువ జనాభా ఉన్న 60 నగరములలో కల్పించుట
    4) నగర అవస్థాపన మరియు నగర మౌలిక సేవలను అన్ని నగరములలో కల్పించుట
17. దారిద్ర్య నిర్మూలన కొరకు సంస్కరణల యుగము (1991 సం. తరువాత)లో ప్రారంబించబడిన కార్యక్రమము?

StudySite.org



StudySite.org StudySite.org

StudySite.org StudySite.org

1) జవహర్ రోజ్‌గార్ యోజన (జె.ఆర్.వై)
2) ప్రధాన మంత్రి రోజ్‌గార్ యోజన (పి.ఎమ్.ఆర్.వై.)
3) పనికి ఆహార పథకము (ఎఫ్.డబ్ల్యు.పి.)
4) జాతీయ గ్రామీణ ఉపాధి కార్యక్రమము (ఎన్.ఆర్.ఇ.పి)

18. భారత దేశములో ఏ.డి.ఆర్.ల/జి.డి.ఆర్.ల ద్వారా సమకూర్చుకున్న పెట్టుబడులు ఈ క్రింది వానిలో దేని క్రిందికి వచ్చును?
1) విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు
2) విదేశీ సంస్థాగత పెట్టుబడులు
3) విదేశీ సమాన పెట్టుబడులు
4) విదేశీ రుణాలు

19. భారత దేశములో ద్రవ్యోల్బణము పెరుగుదలను కొలుచు విధానము/ సాధనము?
1) గ్రామీణ కార్మికుల వినియోగ ధరల సూచిక
2) వ్యవసాయ కార్మికుల వినియోగ ధరల సూచిక
3) టోకు ధరల సూచిక
4) వినియోగ దారుల సూచిక

20. భారత దేశములో పని చేస్తున్న జనాభా వయస్సు సమూహము (15–64 సం.) యొక్క అనుపాతము?
1) 56.3 శాతము 2) 62.9 శాతము
3) 67.2 శాతము 4) 71.2 శాతము

21. ఈ క్రింది వానిలో, కాంగ్రెస్ నడిపించు చున్న యు.పి.ఎ. ప్రభుత్వంలో రెండవ పెద్దపార్టీ, యు.పి.ఎ. సంకీర్ణమునందు ఏది?
1) డి.ఎమ్.కె. 2) ఎన్.సి.పి.
3) ఆర్.జె.డి. 4) జె.ఎమ్.ఎమ్

22. ఈ క్రింది వాటిలో, ద్రవ్యపు బిల్లు యొక్క ప్రధాన లక్షణము కానిది ఏది?
1) దీనిని దిగువ సభలో మాత్రమే ప్రవేశపెట్టవలెను
2) దీనిని ఎగువ సభలో సవరించుట గాని లేక వ్యతిరేకించుట గాని చేయరాదు
3) దీనిని రాష్ట్రపతి సిఫారసులో మాత్రమే ప్రవేశ పెట్టవలెను
4) దీనిని రాష్ట్రపతి తిరస్కరించవచ్చును, ఆమోదించవచ్చును లేక పునఃపరిశీలన నిమిత్తము వెనక్కి పంపవచ్చును

23. భారత దేశములో ఏదో ఒక భీమా పరిధి/సౌకర్యము కలిగియున్న జనాభా శాతము?
1) 5 శాతము 2) 10 శాతము
3) 15 శాతము 4) 20 శాతము

24. భారత దేశములో అతిపెద్ద పన్ను ఆధారము/ మూలము?
1) వ్యక్తిగత ఆదాయ పన్ను
2) కార్పొరేట్ ఆదాయ పన్ను/సంఘ సంబంధమైన పన్ను
3) ఎక్సైస్ సుంకాలు
4) కస్టమ్స్ సుంకాల

25 ఈ క్రింది రాష్ట్రములను ఏర్పాటు చేసిన క్రమానుసారము ఏది?
ఎ) హిమాచల్ ప్రదేశ్ బి) మహారాష్ట్ర
సి) మిజోరామ్ డి) హరియాణా
1) బి,డి,ఎ,సి 2) డి,బి,ఎ,సి
3) బి,డి,సి,ఎ 4) బి,ఎ,డి,సి

26. పార్లమెంటరీ నియమముల పద్ధతిలో 'జీరో అవర్' అనగా?
1) సభ ప్రారంభమునకు ముందు సమయము
2) ప్రతి సభ, ప్రారంభమునకు మొదటి సమయము
3) సభలో ప్రశ్నోత్తరములకు ముందు సమయము
4) సభలో ప్రశ్నోత్తరములకు తరువాత సమయుము

27. వాల్మీకి అంబేద్కర్ ఆవాస్ యోజనా (డిశంబర్ 2001న ప్రారంభించిబడిన) లక్ష్య సమూహము?
1) బి.పి.ఎల్. కుటుంబములు
2) షెడ్యూల్డ్ తరగతులు మరియు షెడ్యూల్డ్ తెగలు
3) సరిపడు నివాసములేక దారిద్ర్య రేఖకు దిగువన, నగర మురికి వాడలలో నివసించువారు
4) సరిపడు నివాసములేని దారిద్ర్య రేఖకు దిగువన నున్న అందరు ఎస్.సి.లు మరియు ఎస్.టి.లు

28. భారత ప్రణాళిక సంఘము యొక్క ఉద్యోగరీత్యా అధ్యక్షుడు?
1) రాష్ట్రపతి
2) ప్రధాన మంత్రి
3) ఆర్థిక మంత్రి
4) ఆంతరింగిక వ్యవహారాల మంత్రి

29. భారత దేశములో భాషా రాష్ట్రము మొట్టమొదట ఏర్పాటైన సంవత్సరము?
1) 1953 2) 1956
3) 1957 4) 1952

30. ఏ సాధారణ ఎన్నికలలో భారత దేశము మొట్టమొదట కేంద్రములో సంకీర్ణ ప్రభుత్వంను ఏర్పాటు చేసినది?
1) మూడవ సాధారణ ఎన్నికలు
2) ఎనిమిదవ సాధారణ ఎన్నికలు
3) ఆరవ సాధారణ ఎన్నికలు
4) పదవ సాధారణ ఎన్నికలు

31. ఆంగ్‌స్ట్రామ్ ఒక
1) కాలమానమును తెల్పు ప్రమాణము
2) పొడవును తెల్పు ప్రమాణము
3) బరువును తెల్పు ప్రమాణము
4) ఒక రకమైన ఉష్ణోగ్రతా మాపకము

32. కాంతి సంవత్సరము దీనికి సంబంధించినది.
1) శక్తి 2) వేగము
3) తీవ్రత/ తీక్షణత 4) దూరము

33. విద్యుత్ తంతువులో ఉపయోగించు మూలకము?
1) అల్యూమినియము 2) రాగి
3) టంగస్టన్ 4) ఇనుము

34. గోబర్ గ్యాస్ నందలి ప్రధానమైన ఘటకము?
1) మిథేన్ 2) ఇథేన్
3) క్లోరీన్ 4) ప్రొపేన్

35. 'నాగ్' ఒక
1) బహుళార్థ రాకెట్ వ్యవస్థ
2) టాంక్ విధ్వంసక క్షిపణి
3) ఉపరితలము నుండి ఉపరితల క్షిపణి
4) ఉపరితము నుండి గాలి క్షిపణి



StudySite.org StudySite.org

StudySite.org StudySite.org

36. పీడనమునకు కొలమానము?
1) ఘనపరిమాణము యొక్క ద్రవ్యరాశి ప్రమాణము
2) డిగ్రీలు
3) పాస్కల్
4) మిల్లీమీటరు

37. 'డెసిబిల్' దీని ప్రమాణము
1) విద్యుచ్ఛక్తి 2) కాంతి
3) ఉష్ణము 4) శబ్దము

38. నిర్దేశిత క్షిపణులను తయారుచేయు రక్షణ ప్రభుత్వ రంగ నిర్వహణ సంస్థ?
1) భారత ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్
2) భారత డైనమిక్స్ లిమిటెడ్
3) భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్
4) భారత్ ఎర్త్ మూవర్స్ లిమిటెడ్

39. జ్వలనశీల వాయువు
1) హైడ్రోజన్ 2) హీలియమ్
3) నైట్రోజన్ 4) ఆక్సిజన్

40. గ్రీక్ భాషలో, 'చిరాల్' దీనిని సూచించును
1) భుజము 2) పాదము
3) చెయ్యి 4) కాలు

41. శక్తిని గ్రహించి సంభవించు జీవప్రక్రియను ఏమందురు?
1) శక్తి గ్రాహక 2) ఉష్ణ యోచక
3) ఉష్ణ గ్రాహక 4) విచ్ఛిన్న క్రియ

42. స్వతంత్ర వ్యాకోచ పద్ధతి?
1) స్థిర ఒత్తిడికి ప్రతిగ వ్యాకోచము
2) సమోష్ణ రేఖ ద్విగత వ్యాకోచము
3) సమనతి రేఖ ద్విగత వ్యాకోచము
4) నిర్వాతము యొక్క వ్యాకోచము

43. ఫోటో గ్రాఫిక్ ప్లేట్‌ను తీవ్రముగా నలుపు చేయు కిరణములు
1) పరారుణ కిరణములు 2) ఎక్స్–కిరణములు
3) దృగ్గోచర కిరణములు 4) అతి నీల లోహిత కిరణములు

44. ఆల్కలాయిడ్లకు ఆవశ్యకమైన మూల పదార్థము
1) సల్ఫర్ 2) ఆక్సిజన్
3) నైట్రోజన్ 4) ఫాస్ఫరస్

45. 'ప్రాంటోసిల్' ఒక
1) డ్రగ్ 2) ప్రో–డ్రగ్
3) విరుగుడు మందు / ఓవర్ ది కౌంటర్ డ్రగ్
4) కృత్రి/ సింథటిక్ పెనిసిలిన్

46. బాక్టీరియం అయిన 'బాసిల్లస్ తురింజెనిసిస్' నుండి 'Bt' జన్యువును పంట మొక్కకు మార్పిడి చేసినచో, మొక్క ఈ క్రింది వానిలో దేనిపై నిరోధక శక్తిని చూపును?
1) ఇన్‌సెక్ట్స్ 2) వైరస్
3) బాక్టీరియా 4) ఫంగల్ ఇన్‌ఫెక్షన్

47. ఈ క్రింది వానిలో, ప్రోటీన్ బ్లాక్‌లను నిర్మించునది?
1) రిబోసోమ్స్ 2) గ్లూకోజ్
3) ఫాటీ ఆసిడ్స్ 4) అమినో ఆసిడ్స్

48. సెంట్రల్ ప్లాంటేషన్ క్రాప్స్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ ఉంది?
1) భువనేశ్వర్ 2) కాసర్‌గోడ్
3) ఎర్నాకులము 4) తిరువనంతపురము

49. 'ఏతరోసెలరోసిస్' అను వ్యాధి ఈ క్రింది వానిలో దేనికి సంబంధించినది?
1) రక్త ప్రసరణ వ్యవస్థ 2) అస్థి పంజర వ్యవస్థ
3) జీర్ణ వ్యవస్థ 4) శరీర కుడ్య వ్యవస్థ

50. ఈ క్రింది కణ విభజన లక్షణాలలో జంతువులు మరియు వృక్షములకు దేనిలో చాలా వ్యత్యాసమున్నది.
1) చలన దశ 2) మధ్యస్థ దశ
3) కణ విభజన 4) ప్రథమావస్థ

51. మొక్కలు నీటిని పోగుట్టుకొను ప్రక్రియ
1) బాష్పీభవనము
2) అంకురణము/మొలకెత్తడము
3) కిరణ జన్య సంయోగ క్రియ
4) బాష్పోత్సేకము

52. జీవి యొక్క ఉపలక్షణములను దేనితో గమనించవచ్చును?
1) జన్యు రూపము 2) దృశ్య రూపము
3) యుగ్మ వికల్పము 4) జన్యువు

53. 'సర్కమ్‌వెలేషన్', ఘటన ఈ క్రింది వానిలో దేని వలన జరుగును?
1) అంతర్గ్రహణము 2) నిశ్వాసము
3) విసర్జన క్రియ 4) ఉచ్ఛ్వాసము

54. మలేరియా నిర్మూలన కార్యక్రమములో సాధారణముగా ఉపయోగించబడు చేప
1) ఆన్‌కోర్‌హించెస్ నెర్కా 2) తిలాపియ మొస్సాంబికా
3) గ్యాంబసియా యఫినిస్ 4) సైప్రినస్ కార్పియో

55. ఆవరణ వ్యవస్థలో గతిశీల భాగముగా దేనిని పరిగణించ వచ్చును?
1) విచ్ఛిత్తి 2) ఆహార శృంఖల
3) ఉత్పన్నము చేయునది 4) వాతావరణ పీడనము

56. 'గ్లోబల్ వార్మింగ్' పై జాగృతిని పెంపొందించినందుకు 2007లో మొట్టమొదటి ప్రపంచ బహుమతిని పొందినది?
1) శశి తరూర్ 2) నెల్సన్ మండేలా
3) నోమ్ చోమ్స్కీ 4) ఆల్ గోరీ

57. ఎనిమిదవ ఐ.ఐ.ఎఫ్.ఎ. అవార్డు 2007లో అత్యుత్తమ చిత్ర బహుమతిని పొందినది?
1) క్రిష్ 2) రంగ్ దే బసంతి
3) గాంధీ మై ఫాదర్ 4) కభీ అల్‌విద న కెహనా

58. ఇండియా–వియత్నామ్ స్నేహపూర్వక ఉత్సవము 2007లో ఇచ్చట జరిగినది.
1) కోల్‌కతా 2) హైదరాబాద్
3) న్యూ ఢిల్లీ 4) బెంగళూరు

59. ఆగస్ట్ 2007లో ప్రారంభించిన మొదటి ఆర్కిటిక్ సాహస యాత్రకు నాయకత్వము వహించినది?
1) అనోవ్‌షే అన్సారి 2) గ్రిగరీ ఓల్‌సేన్
3) రాసిక్ రవీంద్ర 4) ధ్రువ్ సేన్



StudySite.org StudySite.org

StudySite.org StudySite.org

60. సెప్టెంబర్ 2007లో జరిగిన 58వ అంతర్జాతీయ ఖగోళ శాస్త్రజ్ఞుల కాంగ్రెస్ వేదిక
1) హైదరాబాద్ 2) బెంగళూరు
3) న్యూ ఢిల్లీ 4) కోల్‌కతా

61. ఏ సంవత్సరంలో, 20–సూత్రాల ఆర్థిక కార్యక్రమమును శ్రీమతి ఇందిరా గాంధీ అమలుపరచెను?
1) 1974 2) 1975
3) 1982 4) 1983

62. మిగులు విలువ సిద్ధాంతమును కనుగొన్నది?
1) ఆడమ్ స్మిత్ 2) రికార్డో
3) హెగెల్ 4) కార్ల్‌మార్క్స్

63. తెలంగాణ ప్రజా సమితి వ్యవస్థాపకుడు.
1) కె. చంద్ర శేఖర రావు 2) ఎమ్. చెన్నా రెడ్డి
3) ఎ. నరేంద్ర 4) టి. అంజయ్య

64. భారత రాజ్యాంగమునందలి ఏ ప్రకరణము ప్రకారము గ్రామ పంచాయతీలను ఏర్పాటు చేయుటకు రాష్ట్రాలు చర్యలు చేపట్టును?
1) ప్రకరణ 39 2) ప్రకరణ 41
3) ప్రకరణ 40 4) ప్రకరణ 42

65. మొట్టమొదటి భారత దేశ ప్రణాళిక సంఘు అధ్యక్షులు?
1) జవహర్‌లాల్ నెహ్రూ 2) లాల్ బహదూర్ శాస్త్రి
3) కె.సి. పంత్ 4) జి.ఎల్.నందా

66. ఈ క్రింది వరుసలో తప్పిపోయిన అక్షరములను కనుగొనుము? DIL, GLO, JOR, ?
1) XAD 2) GJM
3) MRU 4) PSV

67. ఒక వేళ 25+13 = 22 మరియు 70+26 = 30 అయినచో, 26+13= ?
1) 20 2) 24
3) 36 4) 45

68. సమాన ఎత్తు మరియు భూవక్రము కలిగిన స్థూపము మరియు శంఖముల మధ్య ఘన పరిమాణము నిష్పత్తి ఎంత?
1) 3:1 2) 1:2
3) 1:4 4) 2:1

69. R యొక్క సోదరుడు Q, Q కుమారుడు P, S సోదరుడు T, R కుమార్తె S అయినచో P యొక్క కజిన్స్ ఎవరు?
1) R మరియు Q 2) R మరియ T
3) S మరియు T 4) S మరియు Q

70. ఒక వేళ B కి దక్షిణముగా A మరియు B కి తూర్పున C ఉన్నచో, C కి A ఏ దిశను ఉండును?
1) ఈశాన్య (ఉత్తర – తూర్పు దిశన)
2) వాయువ్య (ఉత్తర – పశ్చిమ దివన)
3) ఆగ్నేయ (దక్షిణ – తూర్పు దిశన)
4) నైరుతి (దక్షిణ – పశ్చిమ దిశన)

71. కొంత మంది విద్యార్థులు ఒక విహార యాత్రను ఏర్పాటు చేసుకున్నారు. బడ్జెట్ రూ.500. 5 గురు విద్యార్థులు విహార యాత్రకు వెళ్ళని కారణముగ, ఒక్కొక్కరిమీద రూ.5 ఖర్చు పెరిగినది. అయినచో, విహార యాత్రకు వెళ్ళిన విద్యార్థుల సంఖ్య ఎంత?
1) 15 2) 20
3) 25 4) 30

సూచన : ఈ క్రింది ప్రశ్న 72 నుండి 78 వరకు ఒక్కొక్క ప్రశ్నలోను ఒకటి లేక రెండు ప్రకటనలు, రెండు ఊహాజనిత/ సంబంధ వివరణలతో ఇవ్వబడినవి. అందులో ప్రకటనకు సరియైన వివరణ/ వివరణలను ఎంపిక చేయుము.

72. ప్రకటన :
'ఉదయపు నడక ఆరోగ్యమునకు మంచిది'
వివరణలు :
i ) ఆరోగ్య వంతమైన అందరు ప్రజలు ఉదయము నడకకు వెళ్ళెదరు
ii) సాయంత్రపు నడకలు హానికరము
1) వివరణలు రెండూవాస్తవమైనవి కావు
2) వివరణ (i)వాస్తవమైనది
3) వివరణ (ii) వాస్తవమైనది
4) వివరణ (i) మరియు (ii) వాస్తవమైనవి

73. ప్రకటన :
'సమస్య నుండి బయటపడుటకు ఉత్తమ మార్గము దానిని పరిష్కరించుకొనుట'.
వివరణలు :
(i) ఏ సమస్యనూ ఎదుర్కొనకపోతే మీ జీవితము మందకొడిగ తయారగును
(ii) సమస్య నుండి తప్పించు కొనుటకు, అన్ని వేళలలో మీరు పరిష్కార మార్గములను కల్గి యుండవలెను
1) వివరణ (i) వాస్తవవమైనది
2) వివరణ (ii) వాస్తవమైనది
3) వివరణ (i) మరియు (ii) వాస్తవమైనవి
4) వివరణలు రెండూ వాస్తవమైనవి కావు

74. ప్రకటన :
'భారత దేశము యొక్క ఆర్థిక స్థితి అడవులపైననే ఆధారపడి యున్నది'
వివరణలు :
(i) భారత దేశము యొక్క ఆర్థిక స్థితిని మెరుగు పరచుటకు చెట్లను రక్షించవలెను
(ii) భారత దేశపు ఆర్థిక స్థితిని మెరుగు పరచుకొనుటకు అడవులను పరిరక్షించుకున్న చాలును.
1) వివరణ (i) వాస్తవవమైనది
2) వివరణ (ii) వాస్తవమైనది
3) వివరణ (i) మరియు (ii) వాస్తవమైనవి
4) వివరణలు రెండూ వాస్తవమైనవి కావు

75. ప్రకటనలు :
a) రష్యన్‌లు విప్లవ కారులు
b) అరాచకవాదులు విప్లవకారులు



StudySite.org StudySite.org

StudySite.org StudySite.org

వివరణలు :

(i) రష్యన్‌లు అరాచకవాదులు

(ii) అందువలన, రష్యన్‌లు అరాచక వాదులు

1) వివరణ (i) వాస్తవమైనది

2) వివరణ (ii) వాస్తవమైనది

3) వివరణ (i) మరియు (ii) వాస్తవమైనవి

4) వివరణలు రెండూ వాస్తవమైనవి కావు

76. ప్రకటనలు :

a) డాక్టర్లు మరియు లాయర్లు వృత్తి సంబంధిత వ్యక్తులు.

b) వృత్తి సంబంధీకులు మరియు పరిపాలన/ కార్య నిర్వాహకులు గౌరవనీయులు

వివరణలు :

(i) గౌరవనీయులు ఎవరు అంటే వృత్తి సంబంధీకులు మరియు పరిపాలన/ కార్యనిర్వాహకులు

(ii) వృత్తి సంబంధీకులు మరియు పరిపాలన/ కార్యనిర్వాహకులు గౌరవనీయులు

1) వివరణ (i) వాస్తవమైనది

2) వివరణ (ii) వాస్తవమైనది

3) వివరణ (i) మరియు (ii) వాస్తవమైనవి

4) వివరణలు రెండూ వాస్తవమైనవి కావు

77. ప్రకటనలు :

a) అన్ని సోడియం లవణములు నీటిలో కరుగు పదార్థములు

b) అన్ని సబ్బులు సోడియం లవణములు కలిగి యుండును

వివరణలు :

(i) అన్ని సబ్బులు నీటిలో కరుగు పదార్థములు

(ii) నీటిలో కరుగు పదార్థములు సోడియం లవణ పదార్థములు

1) వివరణ (i) వాస్తవవమైనది

2) వివరణ (ii) వాస్తవమైనది

3) వివరణ (i) మరియు (ii) వాస్తవమైనవి

4) వివరణలు రెండూ వాస్తవమైనవి కావు

78. ప్రకటనలు :

a) ఉదారవాదులందరూ జాతీయ ఆరోగ్య భీమాను ప్రతిపాదించువారే

b) కొంత మంది పరిపాలకులు కూడా జాతీయ ఆరోగ్య భీమాను ప్రతిపాదించువారే

వివరణలు :

(i) కొంత మంది పరిపాలకులు ఉదారవాదలు

(ii) జాతీయ ఆరోగ్య భీమాను ప్రతిపాదించువారు ఉదారవాద పరిపాలక సభ్యులు

1) వివరణ (i) వాస్తవవమైనది

2) వివరణ (ii) వాస్తవమైనది

3) వివరణ (i) మరియు (ii) వాస్తవమైనవి

4) వివరణలు రెండూ వాస్తవమైనవి కావు

సూచన : ఈ క్రింది ప్రశ్నల (ప్ర. 79-80)లో ఇవ్వబడిన రెండు పదాలు కొంత సంబంధము కలిగి యున్నవి. ఇవ్వబడిన జతలో మాదిరి సంబంధమున్న జతపదములు ఏవి?

79. Engagement : Marriage

1) Talk : Exaggeration

2) Success : Failure

3) Explosion : Destruction

4) Boy : Man

80. Good : Excellent


1) Hill : Mountain

2) Bad : immoral

3) Jealousy : Respect

4) Caution : Careless


81. మూడు స్థితులలో నున్న ఒకే పాచికను ఈ క్రింది ఇవ్వబడినది రెండు (2) సంఖ్యకు అభిముఖముగ ఏ సంఖ్య ఉండును?




1) 1 2) 3

3) 4 4) 5

82. ఈ క్రింది ఇవ్వబడిన వెన్ రేఖా చిత్రమునందు యజమానులు మరియు మంచి పరిపాలనాధ్యక్షులు కాని ఇంజనీర్లను సూచించునది ఏది?




1) 1 2) 2

3) 3 4) 4

83. ఏడుగురు విద్యార్థులు A,B,C,D,E,F, మరియు G వరుసగ / పరంపరగ పరీక్షలను తీసుకొందురు ఏ ఇద్దరికీ సమానమైన మార్కులు రావు. G ఎప్పుడు A కంటె ఎక్కువ మార్కులను సాధించును. A ఎప్పుడు B కంటే ఎక్కువ మార్కులను సాధించును. ప్రతిసారి C ఎక్కువ మార్కులు, E తక్కువ మార్కులుగాని, లేక బదులుగ D ఎక్కువ మార్కులు మరియు F గాని B గాని తక్కువ మార్కులను సాధించుదురు. ఒక వేళ D రెండవ శ్రేణిని సాధించినచో, ఈ క్రిందివానిలో ఏది వాస్తవము?

1) G కంటే Aఎక్కువ మార్కులను సాధించును

2) D కంటే G ఎక్కువ మార్కులను సాధించును

3) C కంటే A ఎక్కువ మార్కులను సాధించును

4) G కంటే F ఎక్కువ మార్కులను సాధించును

84. 'భారతీయులందరు యూరోపియనులు కారు' అను ప్రతిపాదము వాస్తవమైనచో ఈ క్రింది వానిలో ఏ ప్రతిపాదనమును అనుమానముగ వివరించవచ్చును?

StudySite.org



StudySite.org StudySite.org

StudySite.org StudySite.org

(i) అందరు భారతీయులు యూరోపియనులు

(ii) కొంత మంది భారతయులు యూరోపియనులు

(iii) కొంత మంది భారతీయులు యూరోపియనులు కారు

సరియైన సమాధానమును ఎంపిక చేయుము

1) ఏదీకాదు 2) (i) మరియు (ii)

3) (ii) మాత్రమే 4) (iii) మాత్రమే

85. ఒక కుటుంబములో A, B, C, D, E, మరియు F అను ఆరుగురు సభ్యులున్నారు. A మరియు B వివాహమైన దంపతులు, వారిలో A స్త్రీ. C యొక్క ఏకైక కుమార్తె D మరియు A సోదరి. D యొక్క సోదరుడు E. B, F యొక్క అల్లుడు మరియు అతని భార్య చాలా కాలము క్రితమే మరణించినది. E, F కి ఏ రకమైన బంధుత్వము కలదు (ఏమవుతాడు)?

1) అంకల్ 2) కజిన్

3) గ్రాండ్‌సన్ 4) గ్రాండ్‌ఫాదర్

86. ఒకే విధమైన సంకేత భాషలో 'TRIANGLE' ని 'RSGBLHJF' గ సంకేత పరచినచో, క్రింది వానిలో, 'DFYTR' నకు సంకేత పదమును తెల్పుము

1) BEAST 2) FEAST

3) BOAST 4) COAST

87. ఆరు పట్టణములలో

– ధూలియా, అమల్‌నేర్ కన్నా పెద్దది

– శ్రీరాంపూర్, నాసిక్ కన్నా పెద్దది

– జలగాం, శ్రీరామ్‌పూర్ కన్నా పెద్దది కానప్పటికీ అమల్‌నేర్ కన్నా పెద్దది

– అమల్ నేర్, నాసిక్ కన్నా చిన్నది, కానీ మన్మాడ్ కన్నా పెద్దది

అతి చిన్నదైన పట్టణము ఏది?

1) అమల్‌నేర్ 2) నాసిక్

3) శ్రీరామపూర్ 4) మన్మాడ్

88. Liquor : Drink అను పదములు తెలియజేయు ఒక రకమైన సంబంధమును, ఈ క్రింది జతలలో, ఏ పదములు తెలియ చేయును?

1) Tea : Beverage 2) Bread : Jam

3) Snuff : Inhale 4) Clothes : Beauty

89. 'Only goods trains stop at this station' అను ప్రకటన నుండి, ఈ క్రింది ప్రకటనలో ఏ ప్రకటన వచ్చును?

1) All trains that stop at this station are goods trains

2) All goods trains stop at this station

3) Some goods trains do not stop at this station

4) Some goods trains stop at this station

90. ఒక వేళ, ఒక నెలలో మూడవ సోమవారము 17వ తేదీ అయినచో, ఈ క్రింది వానిలో, ఆ నెలలో 5 మార్లు వచ్చు రోజు?

1) మంగళవారము 2) గురువారము

3) శుక్రవారము 4) శనివారము

91. రాజ్యాధిపతిచే బెంగాల్ ప్రధాన న్యాయ స్థానమును ఏర్పాటు గావింపబడిన సంవత్సరము?

1) 1776 2) 1777

3) 1774 4) 1775

92. ఏ సంవత్సరములో గాంధీజీ క్రియాశీలకముగా రాజకీయరంగములోకి వచ్చెను?

1) 1916 2) 1919

3) 1930 4) 1932

93. నవంబరు 16, 1937లో కుదుర్చుకున్న 'శ్రీ భాగ్ పాక్ట్' (శ్రీ బాగ్ ఒడంబడిక) ఈ క్రింది వాటిలో వేటి మధ్య జరిగినది?

1) ఆంధ్ర – రాయలసీమ – తెలంగాణ

2) ఆంధ్ర – తెలంగాణ

3) ఆంధ్ర – హైదరాబాద్

4) ఆంధ్ర – రాయలసీమ

94. రంపా తిరుగుబాటు జరిగిన కాలము?

1) 1922– 1924 2) 1919–1920

3) 1921–1922 4) 1925–1926

95. ద్వంద్వ పరిపాలన విధానములో, ప్రాంతీయ ప్రభుత్వములకు ఎక్కువ అధికారములను ఇచ్చినది?

1) ఇండియన్ కౌన్సిల్స్ చట్టము, 1892

2) భారత ప్రభుత్వ చట్టము, 1909

3) భారత ప్రభుత్వ చట్టము, 1919

4) గాంధీ – ఇర్విన్ ఒడంబడిక

96. రాజా రామమోహన్ రాయ్ స్థాపించిన క్రొత్త మత సంస్థ బ్రహ్మ సభ, తరువాత కాలములో బ్రహ్మోసమాజ్‌గా పేరొందినది, ఏర్పాటయిన సంవత్సరము?

1) 1826 2) 1829

3) 1834 4) 1836

97. సిక్కుల యొక్క పదవ గురువు ఎవరు?

1) గురు తేజ్ బహదూర్ 2) గురు హర్ కిషన్

3) బందా బహదూర్ 4) గురు గోవింద్ సింగ్

98. ఈ క్రింది వానిలో ఏ సంగ్రామము భారత దేశములో మొఘలు సామ్రాజ్యము స్థాపించి తర్వాత దాని వ్యాప్తికి ఆరంభంగా గుర్తింపబడినది?

1) మొదటి పానిపత్ సంగ్రామము

2) రెండవ పానిపత్ సంగ్రామము

3) కన్వా సంగ్రామము

4) కన్నౌజ్ సంగ్రామము

99. దక్షిణమున విజయనగర రాజులకు ప్రధాన విరోధులైన సుల్తానులు?

1) బహమని 2) హోయసల

3) వరంగల్ 4) మదురై

100. ఘటికలు అనగా

1) బౌద్ధుల విద్యా కేంద్రములు

2) మతమునకు సంబంధించిన విషయములను చూసుకొను గ్రామములు

3) హిందూ కళాశాలలు

4) విప్లవకారులు



StudySite.org StudySite.org

StudySite.org StudySite.org

101. భారత దేశములో మొఘలు సామ్రాజ్యమును స్థాపించినది
1) అక్బర్ 2) బాబర్
3) ఔరంగజేబ్ 4) ఇబ్రహీం లోడి

102. భారత పునరుద్ధరణ పితామహుడని ఎవరు పిలువబడిరి?
1) తిలక్ 2) గోఖలే
3) గాంధీ 4) రాజా రామమోహన్ రాయ్

103. స్వదేశీ ఉద్యమమును ప్రారంభించినది
1) గాంధీ 2) గోఖలే
3) అనీ బిసెంట్ 4) ఎ.ఒ. హ్యూమ్

104. మాప్లా తిరుగుబాటు 1921 జరిగిన ప్రదేశము
1) కేరళ 2) కర్నాటక
3) మహారాష్ట్ర 4) పంజాబ్

105. దక్షిణ భారతదేశములో పెద్ద దేవాలయాలకు అనుబంధముగా నుండు కళాశాలలో బోధన మాధ్యమము?
1) తమిళము 2) సంస్కృతము
3) కన్నడ 4) తెలుగు

106. మొట్టమొదటి వృత్తమును 360 డిగ్రీలుగా విభజించినది?
1) ఎరతోస్తెన్స్ 2) హెరడోటస్
3) హిప్పార్చెస్ 4) ప్టాల్మీ

107. బాక్సైట్‌ను అత్యధికముగా ఉత్పత్తిచేయు రాష్ట్రము
1) మహారాష్ట్ర 2) ఒరిస్సా
3) బీహార్ 4) గుజరాత్

108. ప్రపంచంలో సమృద్ధిగా ఖనిజవనరులు గల ప్రాంతము
1) రర్ లోయ
2) అమెజోనియా
3) యు.ఎస్.ఎ. నందలి అట్లాంటిక్ తీరప్రాంతము
4) ఉరల్ పర్వతములు

109. సహజ సిద్ధమైన రబ్బరును ఎక్కువగా ఉత్పత్తి మరియు ఎగుమతి చేయునది?
1) ఇండియా 2) మలేషియా
3) మయన్మార్ 4) ఇండోనేషియా

110. విశాఖ పట్టణము నుండి ఇనుప ఖనిజము ఏ దేశమునకు ఎగుమతి చేయబడుచున్నది?
1) జపాన్ 2) జర్మనీ
3) ఆస్ట్రేలియా 4) ఇంగ్లాండ్

111. ఈ క్రింది వానిలో నర్మద మరియు తపతి నదుల మధ్య గల పర్వత శ్రేణి ఏది?
1) ఆరవల్లి 2) వింధ్య
3) కాల్మర్ 4) సాత్‌పుర

112. 'ల్యాండ్ ఆఫ్ తౌజండ్ లేక్స్' ఉన్నది
1) ఇంగ్లాండ్ 2) ఫిన్‌ల్యాండ్
3) కెనడా 4) కొరియా

113. చైనా మరియు జపాన్‌లలో సంభవించు ఉగ్రమైన మరియు వినాశకారియైన ఉష్ణమండల తుఫానులను ఏమందురు?
1) హరికేన్‌లు 2) టోర్నడోలు
3) టైఫూన్‌లు 4) విల్లో–విల్లీలు

114. 'పుట్టశిల (స్టాలగ్మైట్‌లు) మరియు ఉదశిల (స్టాలక్‌టైట్‌లు) భూస్వరూపాలు ఏర్పడుటకు గల కారణము?
1) పవనము 2) హిమనీ నదములు
3) నదులు 4) భూగర్భ జలము

115. జూరాల ప్రాజెక్ట్ ఏర్పాటై ఉన్న జిల్లా
1) మహబూబ్‌నగర్ 2) నల్గొండ
3) ఆదిలాబాద్ 4) నిజామాబాద్

116. సాధారణముగా మహాసముద్రములలో నూనె నిల్వలు ఈ క్రింది వానిలో దేనికి పరిమితమై ఉండును?
1) మహాసముద్ర కందకములకు
2) ఖండాంతర తీరములకు
3) ఖండాంతర తీర వాలునకు
4) మహాసముద్ర అగాధములకు

117. ఈ క్రింది వానిలో గొప్ప హిమ యుగమును కనుగొనుము?
1) కాంబ్రియాన్ మరియు ఆర్కియోజోయిక్
2) సిలూరియన్ మరియు డివోనియన్
3) మియోసిన్ మరియు హోలోసిన్
4) ప్లీస్టోసిన్ మరియు ప్లియోసిన్

118. ఖనిజము యొక్క కాఠిన్యతను కనుగొనుటకు ఉపయోగించు స్కేలు
1) మెర్కాలీ స్కేలు 2) బోఫర్ట్స్ యొక్క స్కేలు
3) మ్హాస్ స్కేలు 4) రోసీ–ఫోరెల్ స్కేలు

119. మహాభారత శ్రేణి ఉన్నది
1) నేపాల్ 2) భూటాన్
3) మహారాష్ట్ర 4) జమ్ము మరియు కాశ్మీర్

120. ఒక రోజు చెన్నైలో ఎత్తైన పోటుపాటులు ఉదయము 8.00 గంటలకు కలిగినచో, మరుసటి రోజు అది ఎన్ని గంటలకు కలుగును?
1) ఉదయము 8.13 గంటలకు
2) ఉదయము 8.26 గంటలకు
3) ఉదయము 8.56 గంటలకు
4) ఉదయము 8.52 గంటలకు

121. భారత ప్రభుత్వము యొక్క 'సేవ్ ది గర్ల్ చైల్డ్' ప్రచారమును రాష్ట్రపతి శ్రీమతి ప్రతిభా పాటిల్ ప్రారంభించిన తేది?
1) జనవరి 26, 2008 2) ఆగస్టు 15, 2007
3) అక్టోబర్ 2, 2007 4) మార్చ్ 12, 2008

122. ఈ క్రింది వానిలో ఏ కంపెనీకి ఆర్థిక మంత్రిత్వ శాఖ క్రింద జూన్ 2007లో నవరత్న హోదాను ఇచ్చినది?
1) భారత్ ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్
2) భారత్ హెవీ ఎలక్ట్రికల్స్ లిమిటెడ్
3) హిందూస్తాన్ పెట్రోలియం లిమిటెడ్
4) స్టీల్ అథారిటీ ఆఫ్ ఇండియా లిమిటెడ్

123. ఆగస్ట్ 2007లో జరిగిన 'ఆసియాన్ మెకాంగ్ బేసిన్ డెవలప్‌మెంట్ కోఆపరేషన్ మీటింగ్' వేదిక
1) హాంగ్ కాంగ్ 2) న్యూ ఢిల్లీ
3) జకార్తా 4) మనీలా

124. జాతీయ అభివృద్ధి మండలి అనుమతి నిచ్చిన చేరిక (అప్రోచ్) పత్రము ప్రకారము, పదకొండవ పంచవర్ష ప్రణాళిక కాలములో అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చినది దీనికి

StudySite.org



StudySite.org StudySite.org

StudySite.org
StudySite.org

1) సమాచార సాంకేతికత 2) వ్యవసాయము
3) పరిశ్రమలు 4) గనులు

125. టర్కీ అధ్యక్షుడు
1) అబ్దుల్లా గుల్ 2) గులామ్ ముష్తాక్
3) మహమ్మద్ అబ్దుల్లా 4) తయ్యిప్ ఎర్డొగాన్

126. 'కిసాన్ క్రెడిట్ కార్డ్' పథకమును సూత్రీకరించినది
1) ఆర్.బి.ఐ. 2) జి.ఐ.సి.
3) ఐ.సి.ఐ.సి.ఐ. 4) ఎన్.ఎ.బి.ఎ.ఆర్‌డి. (నాబార్డ్)

127. మే 2007లో ఐక్యరాజ్య సమితి ఖండాంతర ప్రభుత్వముల మండలి/ పానెల్ సమావేశము జరిగినది?
1) బ్యాంగ్‌కాక్ 2) మనీలా 3) సింగపూర్ 4) హాంగ్ కాంగ్

128. ఇటీవల పి.ఎస్.ఎల్.వి.-సి. 8చే ప్రయోగించబడిన ఇటలీ ఉపగ్రహము
1) ఇటాలినో 2) ఇటైలీ
3) ఆగిలీ 4) రొమైలీ

129. ఒలంపిక్స్ 2012 నకు ఆతిథ్యమిచ్చు నగరము?
1) న్యూ ఢిల్లీ 2) లండన్
3) ఎథెన్స్ 4) లిస్‌బన్

130. ఆస్కార్ బహుమతిని పొందిన మొదటి భారతీయుడు?
1) భాను అతియా 2) మృణాల్ సెన్
3) బిమల్ రాయ్ 4) చేతన్ ఆనంద్

131. కొత్తగా ఎన్నికైన క్యూబా అధ్యక్షుడు?
1) బటిస్టా 2) ఫిడెల్ కాస్ట్రో
3) రౌల్ కాస్ట్రో 4) జోస్ రమాన్ మచాడో

132. ఏ క్షిపణిని ప్రయోగించి భారత దేశము ఫిబ్రవరి 26, 2008న సముద్ర గర్భము నుండి విజయవంతముగ క్షిపణులను ప్రయోగించగల సామర్థ్యమును నిరూపించుకొన్నది?
1) ఇంద్ర 2) సాగరిక
3) త్రిశూల్ 4) ధనుష్

133. భారత దేశము మార్చి 4, 2008 న కామన్ వెల్త్ బ్యాంక్ ఒ.డి.ఐ. ముక్కోణపు సీరిస్‌ను క్రికెట్ నందు ఆస్ట్రేలియాపై కైవసము చేసు కున్నది.
1) 6 పరుగులతో 2) 7 పరుగులతో
3) 8 పరుగులతో 4) 9 పరుగులతో

134. ఇటీవల అరేబియా సముద్రములో మునిగి పోయిన ఒ.ఎన్.జి.సి. సరఫరా నౌక
1) సాగర్-10 2) సాముద్రిక-10
3) సాగర్ రత్న 4) సాగర్ శ్రీ

135. కింగ్స్ కప్ బాక్సింగ్ చాంపియన్‌షిప్ 2007 విజేత
1) క్యూబా 2) మెక్సికో
3) ఇండియా 4) థాయ్‌లాండ్

136. విజ్ఞాన శాస్త్ర ఉపక్రమములో ఐక్య రాజ్య సమితి అంతర్జాతీయ భూగ్రహ సంవత్సరము 2008ని పురస్కరించుకొని ప్రారంభించిన ప్రాజెక్ట్/ సంకల్పము ఈ క్రింది వానిలో దేనికి సంబంధించినది?
1) వాతావరణము 2) ట్రాన్స్‌పరెంట్ ఎర్త్
3) జనాభా 4) ఓజోన్

137. జూలై 2007లో అత్యంత త్వరిత గతిన పనిచేయు కంప్యూటర్‌ను ఆవిష్కరించినది.
1) ఐ.బి.ఎమ్ 2) సి.-డి.ఎ.సి
3) ఇంటెల్ 4) మైక్రోసాఫ్ట్

138. అమెరికన్ శాస్త్రవేత్తలు కొత్తగా కనుగొన్న అత్యంత ఖచ్చితమైన సమాచారాన్ని సూచించే గడియారము?
1) మెకానికల్ గడియారము 2) పెండ్యులమ్ గడియారము
3) అటామిక్ గడియారము 4) మెర్క్యురీ ఆటమ్ గడియారము

139. కొల్‌కతా-ఢాకా మధ్య కొత్తగ ప్రారంభించబోవు/ ప్రారంభించబడిన (ఏప్రిల్, 2008) ట్రైన్ పేరు
1) సంఝౌత ఎక్స్‌ప్రెస్ 2) మైత్రీ ఎక్స్‌ప్రెస్
3) గ్రాండ్ ట్రంక్ ఎక్స్‌ప్రెస్ 4) ఢాకా ఎక్స్‌ప్రెస్

140. మార్చి 26, 2008 న ఎన్నుకోవలసిన రాజ్యసభ సభ్యుల సంఖ్య
1) 65 2) 52
3) 62 4) 56

141. వర్ధమాన మహావీరుడు ఒక
1) బ్రాహ్మణుడు 2) క్షత్రియుడు
3) వైశ్యుడు 4) శూద్రుడు

142. 'దేవానామ్ ప్రియ' అను బిరుదును పొందినది
1) సముద్రగుప్తుడు 2) కనిష్కుడు
3) హర్షుడు 4) అశోకుడు

143. ద్రవిడశైలికి చెందిన వాస్తు శాస్త్రము కన్పించునది
1) ఉత్తర భారత దేశములో 2) దక్షిణ భారత దేశములో
3) మధ్య భారత దేశములో 4) తూర్పు భారతదేశమలో

144. ఈ క్రింది వారిలో మితవాదుల నాయకుడు ఎవరు?
1) గోఖలే 2) తిలక్
3) నేతాజి 4) అనీబిసెంట్

145. 'ఢిల్లీ చలో' అను పిలుపును ఇచ్చినది?
1) గాంధీ 2) నెహ్రూ
3) సుభాష్ చంద్ర బోస్ 4) తిలక్

146. ఇండో-రోమనులు వర్తకము నెరపుటకు కలియుచుండిన ముఖ్య కేంద్రము
1) అరికమేడు 2) అలగ్జాండ్రియా
3) ముజిరిస్ 4) కాబూల్

147. ఎవరి పరిపాలనా కాలములో దక్షిణ భారత దేశమును జయించుట పూర్తి అయినది?
1) బాల్బన్ 2) అల్లా ఉద్దిన్ ఖిల్జీ
3) ఘియాసుద్దీన్ తుగ్లక్ 4) మహమ్మద్ బీన్ తుగ్లక్

148. హిందూస్థానీ సంగీతమును అధికముగా ప్రభావితము చేసినది?
1) అరబో-పర్షియన్ సంగీతము
2) పర్షియన్ సంగీతము
3) యూరోపియన్ సంగీతము
4) మధ్య ఆసియా సంప్రదాయములు

149. కుతుబ్ మీనార్ అను నామము ఎవరి పేరుమీద వచ్చినది?
1) ఇల్‌తుత్ మిష్ 2) సుల్తాన్ రజయా
3) కుతుబుద్దీన్ ఐబక్ 4) ఖ్వాజా కుతుబుద్దీన్

150. 'హైందవ-ధర్మోద్ధారక్' అను బిరుదును గైకొన్నది?
1) షాహూ 2) శివాజీ
3) బాజీ రవు-1 4) బాలాజీ విశ్వనాథ్



StudySite.org
StudySite.org

StudySite.org StudySite.org

## సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1) 2 | 2) 1 | 3) 1 | 4) 2 | 5) 2 | 6) 4 | 7) 3 | 8) 2 | 9) 1 | 10) 2 |
| 11) 4 | 12) 2 | 13) 1 | 14) 2 | 15) 4 | 16) 3 | 17) 2 | 18) 4 | 19) 3 | 20) 1 |
| 21) 3 | 22) 4 | 23) 1 | 24) 2 | 25) 1 | 26) 4 | 27) 3 | 28) 2 | 29) 1 | 30) 3 |
| 31) 2 | 32) 4 | 33) 3 | 34) 1 | 35) 2 | 36) 3 | 37) 4 | 38) 2 | 39) 1 | 40) 3 |
| 41) 1 | 42) 1 | 43) 1 | 44) 3 | 45) 2 | 46) 1 | 47) 4 | 48) 2 | 49) 1 | 50) 3 |
| 51) 4 | 52) 3 | 53) 1 | 54) 3 | 55) 2 | 56) 4 | 57) 2 | 58) 1 | 59) 3 | 60) 1 |
| 61) 2 | 62) 4 | 63) 2 | 64) 3 | 65) 1 | 66) 3 | 67) 2 | 68) 1 | 69) 3 | 70) 4 |
| 71) 2 | 72) 1 | 73) 2 | 74) 1 | 75) 4 | 76) 3 | 77) 1 | 78) 1 | 79) 3 | 80) 1 |
| 81) 3 | 82) 1 | 83) 2 | 84) 4 | 85) 3 | 86) 2 | 87) 4 | 88) 1 | 89) 1 | 90) 4 |
| 91) 3 | 92) 2 | 93) 4 | 94) 1 | 95) 3 | 96) 2 | 97) 4 | 98) 3 | 99) 1 | 100) 3 |
| 101) 2 | 102) 4 | 103) 3 | 104) 1 | 105) 2 | 106) 3 | 107) 2 | 108) 1 | 109) 2 | 110) 1 |
| 111) 4 | 112) 3 | 113) 3 | 114) 4 | 115) 1 | 116) 2 | 117) 4 | 118) 3 | 119) 1 | 120) 4 |
| 121) 3 | 122) 1 | 123) 4 | 124) 2 | 125) 1 | 126) 4 | 127) 1 | 128) 3 | 129) 2 | 130) 1 |
| 131) 3 | 132) 2 | 133) 4 | 134) 2 | 135) 4 | 136) 2 | 137) 1 | 138) 3 | 139) 2 | 140) 4 |
| 141) 2 | 142) 4 | 143) 2 | 144) 1 | 145) 3 | 146) 1 | 147) 2 | 148) 2 | 149) 4 | 150) 2 |

StudySite.org



StudySite.org StudySite.org

StudySite.org StudySite.org

## వివరణలు

1. 'నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫి' ఏర్పాటైయున్నది?
జవాబు : గోవాలో
**వివరణ :**

### సముద్ర పరిశోధన సంస్థలు

| సంస్థ | ప్రదేశం |
|---|---|
| నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషన్ టెక్నాలజీ (NIOT) | చెన్నై |
| నేషనల్ సెంటర్ ఫర్ అంటార్కిటిక్ అండ్ ఓషన్ రీసెర్చి (NCAOR) | గోవా |
| ఇండియన్ నేషనల్ సెంటర్ ఫర్ ఓషన్ అండ్ ఇన్ఫర్‌మేషన్ సర్వీస్ (INCOIS) | హైదరాబాద్ |
| ఇంటిగ్రేటెడ్ కోస్టల్ అండ్ మెరైన్ ఏరియా మేనేజ్‌మెంట్ (ICMAM) | చెన్నై |
| నేషనల్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఓషనోగ్రఫి | గోవా |

24. భారత దేశములో అతిపెద్ద పన్ను ఆధారము/ మూలము?
జవాబు : కార్పొరేట్ ఆదాయ పన్ను/సంఘ సంబంధమైన పన్ను
**వివరణ :**

| | | |
|---|---|---|
| కార్పొరేషన్ పన్ను | : | కంపెనీలు ఆర్జించే ఆదాయాలుపై విధించే పన్నును కార్పొరేషన్ పన్ను అంటారు |
| వ్యయ పన్ను | : | కుటుంబం, కుటుంబ సభ్యులు చేయు ఖర్చులపై విధించు పన్నును వ్యయ పన్ను అంటారు |
| అమ్మకం పన్ను | : | కొన్ని వస్తువులు కొనుగోలు, అమ్మకాలపై విధించు పన్నుని అమ్మకం పన్ను అంటారు |
| ఎక్సైజ్ సుంకం | : | వినియోగం కోసంగాని, అమ్మకానికి గాని తయారుచేయు వస్తువులపై ఉత్పత్తి దశలలోనే విధించు పన్నును ఎక్సైజ్ సుంకం అంటారు |
| కస్టమ్స్ పన్నులు | : | ఎగుమతల, దిగుమతులపై విధించు పన్నులను కస్టమ్స్ పన్నులు అంటారు.వీటిని రెండుగా విభజించవచ్చును. దిగుమతులపై పన్ను విధించిన దిగుమతి సుంకాలని, ఎగుమతి సుంకాలని అంటారు |
| సేవలపై పన్ను | : | కస్టమర్స్‌కు అందించే సేవలపై విధించు పన్నును సేవలపై పన్ను అంటారు. ఈ విధమైన పన్నులు కేంద్ర ప్రభుత్వం 1994 జులై 01 నుండి విధిస్తున్నది |
| వాల్యూ యాడెడ్ పన్ను | : | ఈ పన్ను వస్తువు అమ్మకం మొత్తం విలువ మీద కాక, వస్తువు తయారీలో వివిధ స్థాయిలలో పొందిన అదనపు విలువ మీద విధించబడును |

25 ఈ క్రింది రాష్ట్రములను ఏర్పాటు చేసిన క్రమానుసారము ఏది?
**వివరణ :**

### రాష్ట్రాలు - ఏర్పడిన తేదీలు

| | రాష్ట్రం | అవతరణ దినం |
|---|---|---|
| 1. | అరుణాచల్‌ప్రదేశ్ | 1987 ఫిబ్రవరి 20 |
| 2. | అసోం | 1956 నవంబర్ 1 |
| 3. | ఆంధ్రప్రదేశ్ | 1956 నవంబర్ 1 |
| 4. | ఉత్తరప్రదేశ్ | 1950 జనవరి 26 |
| 5. | ఒరిస్సా | 1949 ఆగస్టు 19 |
| 6. | కర్ణాటక | 1956 నవంబర్ 1 |
| 7. | కేరళ | 1956 నవంబర్ 1 |
| 8. | గుజరాత్ | 1960 మే 1 |
| 9. | గోవా | 1987 మే 30 |
| 10. | జమ్మూ - కాశ్మీర్ | 1957 జనవరి 26 |
| 11. | తమిళనాడు | 1956 నవంబర్ 26 |
| 12. | త్రిపుర | 1972 జనవరి 21 |
| 13. | నాగాలాండ్ | 1963 డిసెంబర్ 1 |
| 14. | పంజాబ్ | 1966 నవంబర్ 1 |
| 15. | పశ్చిమబెంగాల్ | 1956 నవంబర్ 1 |
| 16. | బీహార్ | 1956 నవంబర్ 1 |
| 17. | మణిపూర్ | 1972 జనవరి 1 |
| 18. | మధ్యప్రదేశ్ | 1956 నవంబర్ 1 |
| 19. | మహారాష్ట్ర | 1960 మే 1 |
| 20. | మిజోరం | 1987 ఫిబ్రవరి 20 |
| 21. | మేఘాలయ | 1972 జనవరి 21 |
| 22. | రాజస్థాన్ | 1956 నవంబర్ 1 |
| 23. | సిక్కిం | 1975 ఏప్రిల్ 26 |
| 24. | హర్యానా | 1966 నవంబర్ 1 |
| 25. | హిమాచలప్రదేశ్ | 1971 జనవరి 25 |
| 26. | చత్తీస్‌ఘడ్ | 2000 నవంబర్ 1 |
| 27. | ఉత్తరాఖండ్ | 2000 నవంబర్ 9 |
| 28. | జార్ఖండ్ | 2000 నవంబర్ 15 |

32. కాంతి సంవత్సరము దీనికి సంబంధించినది?
జవాబు : దూరము
**వివరణ :** కాంతి సెకనుకు $3\times10^8$ మీటర్ల దూరం ప్రయాణిస్తున్నది. ఒక సంవత్సరంలో కాంతి $9.3\times10^{15}$ మీటర్ల ప్రయాణం ప్రయాణిస్తుంది. ఈ దూరాన్ని కాంతి సంవత్సరము అంటారు. సూర్యకిరణాలు భూమిన చేరటానికి పట్టే కాలం 500 సెకన్లు లేదా 8 1/3 నిమిషాలు (8.20) అనగా భూమి నుండి దూరం కాంతి సంవత్సరాలలో చెబితే 8.20 నిమిషాలన్నమాట. చంద్రుని దూరం $3.844\times10^5$ మీటర్లు.



StudySite.org StudySite.org

StudySite.org StudySite.org

34. గోబర్ గ్యాస్ నందలి ప్రధానమైన ఘటకము?

జవాబు : మిథేన్

**వివరణ :** వాయు ఇంధనాల్లో మిథేన్ ఒకటి. ఇవి ఘన ద్రవ ఇంధనాల కంటే ప్రయోజనమైనవి. వీటిని మండించినప్పుడు వ్యర్థ పదార్థాలు మిగలకుండా అధిక ఉష్ణాన్ని ఇస్తాయి. వీటిలో లిక్విడ్ పెట్రోలియం గ్యాస్, వాటర్‌గ్యాస్, కోల్‌గ్యాస్, మిథేన్, ఇథిలిన్, కార్బన్ మోనాక్సైడ్ మొదలైన సహజ వాయువులో మిథేన్ 80% వరకు ఉంటుంది. గోబర్ గ్యాస్‌లో ప్రధానమైన వాయువు మిథేన్ కలదు.

33. విద్యుత్ తంతువులలో ఉపయోగించు మూలకము

జవాబు : టంగస్టన్

**వివరణ :** విద్యుత్ బల్బుతో చుట్టూ జడవాయువును నింపి ఆక్సీకరణం చెందిన టంగ్‌స్టన్ ఫిలమెంట్ కరెంటు వల్ల $3000^0$ సెం.గ్రే ఉష్ణోగ్రత దాకా వేడెక్కుతుంది. అందులో స్వల్ప భాగాన్ని కాంతిగా మారుతుంది. ఈ విద్యుత్ తంతువులో ఉపయోగించే మూలకము టంగస్టన్ మాత్రమే

35. 'నాగ్' ఒక

జవాబు : టాంక్ విధ్వంసక క్షిపణి

**వివరణ :**

## భారతదేశం వద్ద గల క్షిపణులు

**సూర్య క్షిపణి:**

సూర్య క్షిపణి మొట్టమొదటి ఖండాంతర బాలిస్టిక్ మిస్సైల్. దీనిని డిఆర్‌డిఒ అభివృద్ధి చేసింది. సూర్య-1, సూర్య-2లను వ్యూహాత్మక క్షిపణులుగా విభజించారు. సూర్య-1 క్షిపణి పరిధి దాదాపు 10,000 కి.మీ. దీనిని మూడు స్టేజిల డిజైన్‌తో రూపొందించారు. మొదటి రెండు స్టేజిలలో ఘన ఇంధనాన్ని, మూడవ స్టేజిలో ద్రవ ఇంధనాన్ని వినియోగిస్తారు.

**అస్త్ర క్షిపణి :**

అస్త్ర క్షిపణి భారతదేశ స్వదేశీ పరిజ్ఞానంతో అభివృద్ధి చేయబడిన ఎయిర్-టు-ఎయిర్ బియాండ్ విజువల్ రేంజ్ క్షిపణి. దీని పరిధి ముందువైపు 80 కి.మీలు, వెనుక వైపు 15 కి.మీలు. దీనిని 2007 మార్చి 27న విజయవంతంగా ప్రయోగించారు. దీనిని డి.ఆర్.డి.ఒ వృద్ధి పరచినది. దీనిని మిరాజ్-2000, మిగ్-29, సీ హారియర్‌ల నుండి కూడా ప్రయోగించవచ్చు. దీనిలో ఘన ఇంధనంను వినియోగిస్తారు.

**పృథ్వీ:**

ఇది భూ ఉపరితలం మీది లక్ష్యాలను ఛేదించడానికి, భూమిపై నుండి ప్రయోగించడానికి అనువైన క్షిపణి. దీనికి కంప్యూటర్ సహాయంతో లక్ష్యంవైపు నిర్దిష్టంగా మార్గాన్ని సవరిస్తూ ప్రయోగించడానికి అనువైన జడత్వ మార్గ నిర్దేశిక వ్యవస్థను ఏర్పాటు చేశారు. తొమ్మిది మీటర్ల పొడవు, నాలుగు టన్నుల బరువుతో, ద్రవ ఇంధనంతో దూసుకుపోయే ఈ బాలిస్టిక్ క్షిపణిని రోడ్డు మార్గం ద్వారా రవాణా చేయవచ్చు.

**త్రిశూల్:**

భారత వైమానిక దళ అవసరాల కోసం పూర్తి స్వదేశీ పరిజ్ఞానంతో రూపొందించిన, భూ ఉపరితలం మీద నుండి ప్రయోగించి ఆకాశంలో వేగంగా దూసుకుపోతున్న లక్ష్యాలను ఛేదించగల స్వల్ప దూర క్షిపణి ఇది. దీనిని రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ (డిఆర్‌డిఓ) రూపొందించింది. దీని బరువు 140 కిలోలు. ఇది 20 కిలోల ఆయుధాలను మోసుకుపోగలదు. ఒకే దశ ఘన ఇంధనం గల త్రిశూల్ క్షిపణి 9 కిలోమీటర్లు ఎత్తులోని శత్రు పక్షానికి చెందిన విమానాలను, హెలికాప్టర్లను ధ్వంసం చేయడానికి వీలుగా త్రివిధ దళాలు ఈ క్షిపణిని వినియోగించే వీలుంది.

**ఆకాష్:**

భూతలం నుండి ఆకాశంలోకి ప్రయోగించే మధ్య తరహా క్షిపణి ఇది. 25 కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాలను ఛేదించగలదు. 60 కిలోల వార్‌హెడ్‌ను మోసుకుపోగలదు. శత్రు పక్షాలకు చెందిన క్షిపణులను లక్ష్యంగా చేసుకుని దీనిని ప్రయోగిస్తారు. దీనికి అమర్చిన 'రాజేంద్ర' అనే రాడార్ 12 క్షిపణుల గమనాన్ని నిర్దేశించగలుగుతుంది. ఈ క్షిపణి అమెరికాకు చెందిన పేట్రియాట్ క్షిపణులకు ధీటైనది. దీనిని యుద్ధ ట్యాంక్‌లపై నుంచి కూడా ప్రయోగించేందుకు వీలుగా రూపొందించారు. దీని పొడవు 5.6 మీటర్లు, 700 కిలోల బరువు గల ఈ క్షిపణికి హైదరాబాద్‌లోని 'ఎలక్ట్రానిక్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఎస్టాబ్లిష్‌మెంట్' సంస్థ రూపొందించిన 'రాజేంద్ర' రాడార్‌ను ఉపయోగిస్తున్నారు.

**నాగ్:**

ఇది ట్యాంక్ విధ్వంసక క్షిపణి. మూడవ తరానికి చెందిన ఈ క్షిపణి పొగ రాకుండా, ఎటువంటి వాతావరణంలోనైనా తన సామర్థ్యాన్ని ప్రదర్శిస్తుంది. 'నమైకా' అనే ట్రాక్‌లపై తిరిగే వాహనంపై దీనిని అమరుస్తారు. తక్కువ బరువున్న హెలికాప్టర్ ద్వారా కూడా దీన్ని ప్రయోగించవచ్చు. దీని మార్గ నిర్దేశం కోసం మిల్లీ మెట్రిక్ నౌక రాడార్‌లను, ఇన్‌ఫ్రారెడ్ నిఘా వ్యవస్థను ఏర్పాటుచేశారు. ఇది నాలుగు కిలోమీటర్ల దూరంలోని లక్ష్యాన్ని కూడా ఛేదిస్తుంది. ఒకసారి ఈ క్షిపణిని ప్రయోగిస్తే ఆ తర్వాత అవసరమైన స్వల్ప మార్పులను స్వయంగా నిర్దేశించుకోగల శక్తి 'నాగ్' క్షిపణికి ఉంది.

**అగ్ని:**

ఇది భూ ఉపరితలం నుండి ఉపరితలంపై లక్ష్యాలను ఛేదించే స్వల్పశ్రేణి బాలిస్టిక్ మిసైల్. దేశీయంగా రూపొందించిన ఈ క్షిపణి 700 నుండి 800 కి.మీల దూరంలో గల లక్ష్యాలను ఛేదించగలదు. ఈ క్షిపణికి ఒక టన్నుకు పైగా అణ్వస్త్రాలను మోసుకెళ్ళే సామర్థ్యం ఉంది.

**ధనుష్:**

ఇది దేశీయంగా తయారు చేయబడిన నౌకల మీద నుండి నౌకలపైకి ప్రయోగించే స్వల్పశ్రేణి బాలిస్టిక్ క్షిపణి. 8.56 మీటర్ల పొడవు గల ఈ క్షిపణి అరటన్ను బరువు గల ఆయుధాలను మోసుకుపోగలదు. దీని లక్ష్యం 250 కిలోమీటర్లు. ఇది ఇప్పటికే నౌకాదళానికి అందుబాటులోకి వచ్చింది. ఈ క్షిపణితో నౌకల మీద నుండి నౌకలపైకి క్షిపణులను ప్రయోగించే శక్తి ఉన్న దేశంగా భారత్ పేరు సంపాదించింది.

**బ్రహ్మోస్:**

ఇది నౌకా విధ్వంసక సూపర్ సానిక్ క్రూయిజ్ క్షిపణి. భారతదేశం, రష్యా దేశాలు సంయుక్తంగా దీనిని రూపొందించాయి. భారత్‌లోని బ్రహ్మపుత్ర నది ఉరవడి, రష్యాలోని మాస్కోవా నది



StudySite.org StudySite.org

StudySite.org StudySite.org

లాలిత్యాల కలయికగా దీనికి "బ్రహ్మోస్" అని నామకరణం చేశారు. ఎనిమిది మీటర్ల పొడుగు, 67 సెంటీ మీటర్ల వ్యాసంతో కూడిన ఈ క్షిపణి 3000 కిలోల బరువు ఉంటుంది. ఇది శబ్ద వేగానికి 2.8 నుండి 3 రెట్ల వేగంతో ప్రయాణిస్తుంది. 300 కిలోల సంప్రదాయ ఆయుధాలను మోసుకుపోగలదు. దీని పరిధి 300 కిలోమీటర్లు.

**అస్త్ర :**

ఉపరితలం నుండి ఉపరితలానికి ప్రయోగించే క్షిపణి అస్త్ర. 2003 మే నెలలో తొలిసారిగా ప్రయోగించారు. 25-45 కి.మీ పరిధిని ఛేధించగలదు. ఘన ప్రొపెల్లెంటుతో దీనికి ఇంధనం సమకూరుతుంది. దేశీయంగా అభివృద్ధి పరిచిన తేలి రకపు యుద్ధవిమానం తేజస్‌లో అస్త్రను ప్రధాన ఆయుధంగా వాడతారు.

36. పీడనమునకు కొలమానము?

జవాబు : పాస్కల్

**వివరణ :** సి.జి.యస్. పద్ధతిలో పీడనానికి కొలమానం డైన్/ సెం.మీ.$^2$ యం.కె.ఎస్. పద్ధతిలో న్యూటన్/మీ$^2$ లేదా పాస్కల్. నిశ్చల స్థితిలో ఉన్న ద్రవంపై ఒక బిందువు వద్ద పీడనం ఎక్కువ చేస్తే అది ఆ ద్రవంలోని అన్ని బిందువులకు అనగా అన్ని దిశలకూ సమానంగా, ఏమి మార్పులేకుండా వ్యాపిస్తుంది లేదా ప్రసారమవుతుంది. దీనినే పాస్కల్ సూత్రమంటారు. జలయంత్రాలు, పాస్కల్ సూత్రంపై ఆధారపడి పని చేస్తాయి. తక్కువ ఒత్తిడినిక లుగజేసి ఎక్కువ ఒత్తిడిగా మార్చడమే ఈ సూత్రంలోని ప్రధానాంశం. యం.కె.ఎస్. పద్ధతిలో పీడనమునకు కొలమానము పాస్కల్ లేదా న్యూటన్/మీ$^2$. పాస్కల్ సూత్రాన్ని అనుసరించి ప్రవాహాలు అన్ని దిశలలోనూ సమానంగా పీడనం కలిగిస్తాయి.

## ముఖ్యమైన యూనిట్లు

| భౌతిక ప్రమాణం | రాశి (ఎస్.ఐ) | గుర్తు |
|---|---|---|
| దూరం | మీటర్ (metre) | m |
| ద్రవ్యరాశి | కిలోగ్రామ్ (kilogram) | kg |
| సమయం | సెకండ్ (second) | s |
| కరెంట్ | ఆంపీయర్ (ampere) | A |
| ఉష్ణోగ్రత | కెల్విన్ (kelvin) | K |
| ల్యూమినియస్ ఇంటెన్సిటి | క్యాండిలా (candela) | Cd |
| యాంగిల్ | రేడియన్ (radian) | rad |
| సాలిడ్ యాంగిల్ | స్టెరేడియన్ (steradian) | Sr |
| ఫోర్స్ | న్యూటన్ (newton) | N |
| శక్తి | జౌల్ (joule) | J |
| వేగం | మీటర్ / సెకండ్ | $ms^{-1}$ |
| త్వరణం | రేడియన్ / సెకండ్ | $rad\ s^{-1}$ |
| పౌనపున్యం | హెర్ట్జ్ (hertz) | Hz |
| మూమెంట్ ఆఫ్ ఎనర్షియా | కిలోగ్రామ్ మీటర్ స్క్వేర్ | $kg\ m^2$ |
| మూమెంటమ్ | కిలోగ్రామ్ మీటర్ / సెకండ్ | $kg\ ms^{-1}$ |
| యాంగ్యులర్ మూమెంటమ్ | కిలోగ్రామ్ మీటర్ స్క్వేర్ / సెకండ్ | $kg\ m^2s^1$ |
| ఒత్తిడి | పాస్కల్ (pascal) | Pa |
| విద్యుత్ | వాట్ (watt) | W |
| సర్ఫేస్ టెన్షన్ | న్యూటన్ / మీటర్ | $Nm^{-1}$ |
| విస్కాసిటీ | న్యూటన్ సెకన్ పర్ మీటర్ స్క్వేర్ | $Nsm^{-2}$ |
| థర్మల్ కండక్టివిటీ | వాట్ / మీటర్ / డిగ్రీ సెల్సియస్ | $Wm^{-1}\ {}^0C^{-1}$ |
| సర్ఫేస్ హీట్ | జౌల్ పర్ కిలోగ్రామ్ / కెల్విన్ | $Jkg^{-1}K^{-1}$ |
| ఎలక్ట్రిక్ ఛార్జ్ | కూలుంబ్ (coulomb) | C |
| పొటెన్షియల్ | ఓల్ట్ (volt) | V |
| ఎలక్ట్రిక్ రెసిస్టెన్స్ | ఓమ్ (ohm) | Ω |
| అయస్కాంత తత్వం | వెబర్ (weber) | Wb |
| ఇల్యూమినెన్స్ | లక్స్ (lux) | lx |
| ఇంపల్స్ | న్యూటన్ సెకండ్ | Ns |

37. 'డెసిబిల్' దీని ప్రమాణము

జవాబు : శబ్దము

**వివరణ :**

## విజ్ఞాన శాస్త్ర ప్రమాణాలు

| ప్రమాణం | | దేనికి ప్రమాణం |
|---|---|---|
| ఆంపియర్ | : | విద్యుత్ ప్రవాహానికి ప్రమాణం |
| ఆంగ్‌స్ట్రామ్ | : | కాంతి తరంగ దైర్ఘ్యాన్ని కొలిచే ప్రమాణం |
| బార్ | : | వాతావరణ పీడనాన్ని కొలిచే ప్రమాణం |
| కాంతి సంవత్సరం | : | ఖగోళాల దూరానికి మధ్య ప్రమాణం (58,80,000 మిలియన్ మైళ్ళు) |
| కేలరీ | : | ఉష్ణాన్ని కొలిచే ప్రమాణం |
| డెసిబుల్ | : | శబ్ద తీవ్రతకు ప్రమాణం |
| డిగ్రీ | : | ఉష్ణోగ్రతను కొలిచే ప్రమాణం |
| డైన్ | : | బలానికి ప్రమాణం |
| ఎర్గ్ | : | పని లేక శక్తికి ప్రమాణం |
| ఫారడే | : | కండెన్సర్ సామర్థ్యానికి ప్రమాణం |
| ఫర్లాంగ్ | : | బ్రిటీష్ పద్ధతిలో దూరానికి ప్రమాణం |
| హెర్ట్జ్ | : | విద్యుదయస్కాంత తరంగాల ఫ్రీక్వెన్సీలకు ప్రమాణం |
| హార్స్ పవర్ | : | సామర్థ్యమును కొలిచే ప్రమాణం |
| జౌల్ | : | శక్తిని కొలిచే ప్రమాణం |
| నాట్ | : | ఓడ వేగాన్ని కొలిచే ప్రమాణం |
| న్యూటన్ | : | ఎం.కె.ఎస్ పద్ధతిలో బలానికి ప్రమాణం |
| ఓమ్ | : | విద్యుత్ నిరోధక శక్తికి ప్రమాణం |
| పౌండ్ | : | బ్రిటీష్ పద్ధతిలో బరువుకు ప్రమాణం |

StudySite.org



StudySite.org StudySite.org

StudySite.org StudySite.org

| | | |
|---|---|---|
| క్వింటాల్ | : | మెట్రిక్ పద్ధతిలో బరువుకు ప్రమాణం |
| వోల్ట్ | : | విద్యుచ్ఛాలకబలాన్ని కొలిచే ప్రమాణం |
| వాట్ | : | విద్యుత్ వినియోగానికి ప్రమాణం |

39. జ్వలన శీలన వాయువు?

జవాబు : హైడ్రోజన్

**వివరణ :**18వ శతాబ్దంలో హెన్రీ కావెండిష్ అనే శాస్త్రవేత్త హైడ్రోజన్‌ను మొదటిసారిగా లోహాలను, ఆమ్లంతో చర్య గావించి తయారు చేశాడు. హైడ్రోజన్ వాయువులన్నింటి కంటే తేలికైనది. సూర్యుడు, నక్షత్రాలు భూమిపై మూలకరూపంలో హైడ్రోజన్ లభిస్తుంది. హైడ్రోజన్ వాయువును జ్వలనశీల వాయువు అని కూడా అంటారు.

50. ఈ కింది కణ విభజన లక్షణాలలో జంతువులు మరియు వృక్షములకు దేనిలో చాలా వ్యత్యాస మున్నది?

జవాబు : కణ విభజన

**వివరణ :** రాబర్ట్‌హుక్ అనే శాస్త్రజ్ఞుడు మొదటిసారిగా కణాన్ని కనుగొన్నాడు. ఇతను చెట్టు బెరడును తీసుకొని దానిలో మొదటిసారిగా నిర్జీవ కణాలను కనుగొన్నాడు. మొక్కలుకానీ, జంతువులు కానీ వాటి శరీరం ఎదగడానికి శరీరంపై ఏర్పడ్డ గాయాలు మానడానికి కణవిభజన తోడ్పడుతుంది. శరీరంలో ఉండే పాత కణాలు విభజన చెందడం వల్ల కొత్త కణాలు ఏర్పడుతాయి. కొత్త కణాలు ఏర్పడటం వల్ల శరీరంలో కణాల సంఖ్య పెరుగుతుంది.

97. సిక్కుల యొక్క పదవ గురువు ఎవరు?

జవాబు : గురుగోవింద్ సింగ్

వివరణ : సిక్కు మతాన్ని స్థాపించింది గురునానక్. గురుగోవింద్ సింగ్ బీహార్‌లోని పాట్నాలో జన్మించాడు. సిక్కుల పదవ గురువు గురగోవింద్ సింగ్. ఈయన సిక్కు ఖాల్సాను స్థాపించాడు. గురుగోవింద్‌సింగ్‌ను 1708లో గోదావరి తీరాన గల నందూరు వద్ద ఒక ఆఫ్ఘన్ జాతీయుడు సంహరించాడు.

100. ఘటికలు అనగా?

జవాబు : హిందూ కళాశాల

వివరణ : పల్లవుల కాలంలో దక్షిణ భారతదేశంలో ఆర్య సంస్కృతీకరణ పూర్తి అయింది. పల్లవుల కాలంలో విద్యాలయాలను ఘటికాలు అనేవారు. ఘటిక అంటే విద్యా కేంద్రం లేదా హిందూ కళాశాల కేంద్రం అని అర్థం. ఘటికలలోని సభ్యులను మహాజనులు అనేవారు.

107. బాక్సైట్‌ను అత్యధికముగా ఉత్పత్తిచేయు రాష్ట్రము

జవాబు : ఒరిస్సా

వివరణ :

### ఖనిజ వనరులు-లభించే ప్రాంతాలు

| ఖనిజం | లభించే ప్రాంతం |
|---|---|
| **లోహ ఖనిజాలు** | |
| 1. ఇనుము | సింగ్‌భమ్, మయూర్‌భంజ్, కియోంజహార్, సుందర్‌ఘర్, రాయపూర్, దుర్గ్, బస్తర్ (మధ్యప్రదేశ్), బళ్ళారి, చిత్రదుర్గ్, చిక్‌మంగుళూర్, ఉత్తరగోవా, సేలం,ఖమ్మం,రాయలసీమ,రత్నగిరి, చాందా జిల్లాలు. |
| 2. రాగి | ఆల్వార్, జైపూర్, జాల్‌వార్, సింగ్‌భమ్, హజారీబాగ్, గుంటూరు, కర్నూలు, బాలాఘాట్, దక్షిణ ఆర్కాట్, కాంగ్రా, హసన్, ఆల్మోరా జిల్లాలు. |
| 3. వెండి | ఉదయపూర్, కడప, కర్నూలు, గుంటూరు, కోలార్, చిత్రదుర్గ. |
| 4. బంగారం | కోలార్, మైసూరు, రాయచూర్, సింగ్‌భమ్, అనంతపూర్, కోయంబత్తూరు, నీలగిరులు, కోజికోడ్. |
| 5. మాంగనీస్ | శ్రీకాకుళం, విశాఖపట్టణం జిల్లాలు, భానేశ్వర, ఉదయపూర్, పంచమహల్, బాలాఘాట్, సియోరి, చింద్వార్, జబల్ పూర్, జాబువా, చిక్‌మగుళూర్, షిమోగా, బెల్గాం, బళ్ళారి, ధార్వాడ్, ఉత్తర కెనరా. |
| 6. బాక్సైట్ | విశాఖపట్టణం, కలహండి, కోరాపుట్ జిల్లాలు, బండా, అలహాబాద్ జిల్లాలు, మధురై, నీలగిరి, కోయంబత్తూరు, రాంచి, పల్మావు, షహానాబాద్, బాలాఘాట్, జబల్‌పూర్, భిలాస్‌పూర్, రాయగర్, సుర్‌గజ. |
| 7. జిప్సమ్ | బికనీర్, గంగానగర్, భరత్‌పూర్, నాగపూర్, చురు, జైసల్మీర్, పాలి, బార్మెర్, జోధ్‌పూర్ జిల్లాలు. |
| 8. అభ్రకం | హజారీబాగ్, గయ, మాంఘిర్, నెల్లూరు, జైపూర్, ఉదయపూర్, భిల్వారా జిల్లాలు. |
| 9. సున్నపురాయి | కడప, కర్నూలు, ఖమ్మం, గుంటూరు జిల్లాలు, బీజాపూర్, గుల్బర్గా, షిమోగా, తుమ్కూరు, చిత్రదుర్గ్, రామనాథపురం, తిరునల్వేలి, సేలం, కోయంబత్తూరు, మధురై, భిలాస్‌పూర్, రాయపూర్, రేవా, సాత్నా, అజ్మీర్, జోధ్‌పూర్, పాల, బుంది. |
| 10.గ్రాఫైట్ | కృష్ణా, ఉభయగోదావరి జిల్లాలు, కలహండి, కోరాపుట్, బోలంగిర్, సంబల్‌పూర్, కోలార్ జిల్లా. |



StudySite.org StudySite.org

StudySite.org StudySite.org

| | |
|---|---|
| 11. జింక్ | కడప, ఉదయపూర్, అజ్మీర్, ఆల్వార్ జిల్లాలు. |
| 12. సీసం | ఆల్మోరా, భగల్‌పూర్, హజారీబాగ్. |
| 13. ఆస్బెస్టాస్ | కడవ, మహబూబ్‌నగర్ జిల్లాలు, చిక్‌మంగుళూర్, షిమోగ, హసన్, మాండ్యా, సింగ్‌భమ్ , పురూలియా, అజ్మీర్, పాలి, భిల్‌వారా, ఉదయపూర్. |
| 14. డోలమైట్ | సుందర్‌గర్, సంబల్‌పూర్, భిలాస్‌పూర్. |
| 15. వజ్రాలు | అనంతపూర్, భండారా, పన్నా, ఛత్తర్‌పూర్, సాత్నా. |
| 16. ఉప్పు | రాజస్తాన్‌లోని సాంబార్ సరస్సు, హిమాచల్ ప్రదేశ్‌లోని మండీ, గుజరాత్, మహారాష్ట్ర. |

111. ఈ కింది వానిలో నర్మద మరియు తపతి నదుల మధ్యగల పర్వతశ్రేణి ఏది?

జవాబు : సాత్పురా పర్వతశ్రేణి

**వివరణ :** సాత్పురా పర్వతాలు దక్కన్ పీఠభూమి ఉత్తరాన వ్యాపించి ఉన్నాయి. నర్మద, తపతి లోయల మధ్య లావాతో ఏర్పడిన పర్వతాలే సాత్పురా పర్వతాలు. ఈ పర్వతాల ఉత్తర భాగాన్ని మహదేవ్ కొండలని అంటారు. సాత్పురా పర్వతాలలో ఎత్తయిన ప్రాంతం ధూప్‌ఘర్ పంచ్‌మరి కొండలలో ఉన్నది. సాత్పూర పర్వతశ్రేణి తూర్పు భాగాన్ని మైకాల్ పీఠభూమి అంటారు.

113. చైనా మరియు జపాన్‌లలో సంభవించు ఉగ్రమైన మరియు వినాశపూరితమైన ఉష్ణమండల తుఫానులను ఏమందురు?

జవాబు : టైఫూన్‌లు

**వివరణ :** ఉష్ణమండలంలో వచ్చే తుఫానులకు ఒక్కొక్క ప్రదేశంలో ఒక్క పేరుతో పిలుస్తున్నారు. ఈ ఉష్ణమండల తుఫానులనే చక్రవాతాలు అంటారు. పశ్చిమ పసిఫిక్ మహాసముద్ర ప్రాంతాలైన చైనా, జపాన్ దేశాలలో సంభవించు చక్రవాతాలను టైఫూన్‌లు అని హిందూ మహాసముద్రంలో సంభవించు చక్రవాతాలను తుఫాను లేదా సైక్లోనులు అని, మెక్సికో సింధుశాఖ, కరేబియన్ దీవులు వచ్చే తుఫానులను హరికేన్‌లు అని, ఆస్ట్రేలియాలో వచ్చే చక్రవాతాలను విల్లీ విల్లీస్ అంటారు.

114. పుట్టశిల (స్టాలగ్‌మైట్) మరియు ఉదశిల (స్టాకల్‌టైట్‌లు) భూస్వరూపాలు ఏర్పడుటకు గల కారణము?

జవాబు : భూగర్భజలము

**వివరణ :** స్టాలగ్‌మైట్, స్టాల్‌టైట్ అనేవి భూగర్భజలము వల్ల ఏర్పడుతుంది. స్టాలగ్‌టైట్ అనేది భూగర్భజలము పైనుంచి క్రిందికి చుక్కల మాదిరిగా క్రిందపడి ఒక పుట్టవలే ఏర్పడుటను స్టాలగ్‌టైట్ అంటారు. స్టాలగ్‌మైట్ అనేది పైనుంచి క్రిందకు పడిన భూగర్భ జలము పైకి పెరుగుపోవుటను స్టాలగ్‌మైట్ అంటారు.

124. జాతీయ అభివృద్ధి మండలి అనుమతినిచ్చిన చేరిక (అప్రోచ్) పత్రము ప్రకారము, పదకొండవ పంచవర్ష ప్రణాళిక కాలములో అత్యధిక ప్రాధాన్యతను ఇచ్చినది దేనికి?

జవాబు : వ్యవసాయము

**వివరణ :** 11వ పంచవర్ష ప్రణాళికా కాలం 2007-2012 వరకు 9 శాతం అభివృద్ధిని సాధించాలని లక్ష్యంగా పెట్టుకుంది. 11వ ప్రణాళికలో జాతీయ అభివృద్ధి మండలి ప్రాధాన్యత ఇచ్చిన అంశము వ్యవసాయము. ఈ ప్రణాళికలో వ్యవసాయ రంగ వృద్ధిరేటును 2.13 శాతం నుంచి 4 శాతానికి పెంచాలని నిర్ణయించింది.

143. ద్రవిడశైలికి చెందిన వాస్తు శాస్త్రము కన్పించునది?

జవాబు : దక్షిణ భారతదేశములో

వివరణ : శిల్పశాస్త్రము అను దేవాలయ నిర్మాణాలకు ఆధార గ్రంథము దేవాలయ నిర్మాణాలను మూడు విధములుగా వర్గీకరించారు. అవి నగర, ద్రావిడ, వేసర శిల్పరీతి. నగర శిల్పరీతిలో ఉత్తర భారతదేశములోని దేవాలయంలో నిర్మించబడినవి. వేసర శిల్పరీతి పశ్చిమ భారతదేశంలో అభివృద్ధి చెందింది. ద్రవిడ శిల్పరీతి దక్షిణ భారతదేశానికి చెందినది. ద్రావిడ శిల్పరీతిలో కోపు ఎక్కువగా ఉండి శిఖరముపై కలశము ఉంటుంది.

144. ఈ క్రింది వారిలో మితవాదుల నాయకుడు ఎవరు?

జవాబు : గోఖలే

వివరణ : గోపాలకృష్ణ గోఖలే మహారాష్ట్రలోని రత్నగిరిలో జన్మించాడు. పూనా సార్వజనిక సభకు కొంతకాలం కార్యదర్శిగా పనిచేశారు. 1905లో సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీని ప్రారంభించారు. ఈయన మితవాదులలో ఒకరు. 1914లో గోపాలకృష్ణ గోఖలే దక్షిణాఫ్రికా సందర్శించి గాంధీజీని భారతదేశం రమ్మని ఆహ్వానించాడు. గాంధీజీ గోఖలేను తన రాజకీయ గురువుగా పేర్కొన్నాడు.

k k k k k



StudySite.org StudySite.org